సింగివేసే కథలు ; వన్నెలా బ్రతకనీరా — తేది — విన్నకోట ...

# రసరమ్యం

అడల్ట్స్ ఓన్లీ

'పరాగ సంపర్కం' గురించి బోటనీ లెక్చరర్ పరాంకుశం చెప్తున్న పాఠం బు[...]క్కడం లేదు నాకు. ఎదురుగా కూర్చున్న, ర[...] వీపుమీదే ఉంది నా దృష్టంతా. క్లాస్‌రూంలో [...]ందరి చూపులూ బ్లాక్ బోర్డ్‌మీది పరాగరేణు[...] వుఅండంతో కలిసే సీన్ మీదుంటే, నా చూ[...] మాత్రం రమ్య జడమీదా మెడ మీదా నిలిచుంది.

మెడవెనుక భాగం, తెల్లగా, పా[...] లా మెరుస్తుంటే, దాని మీదుగా వీపు చివరిదాకా [...]కిన బలిష్ఠమైన జడ, నల్లటి ఒత్తైన కురులతో నవ[...]లాడ్తోంది. రెండు ఆకుల్తో సహా తుంచిన ఎర్రగు[...]ని తనలో ఇముడ్చుకుని శోభాయమానంగా. 'దాన్[...]కోసు కున్నా కూడా బాధ తెలీదు, అంతా [...]యే' అన్నట్టు అందంగా ఉంది ఆ జడ. ఆ జ[...]కింద, మెడమీద ఒక్క ముద్దు ఇవ్వాలన్న కోర్కె[...] అదుపు చేసుకోవడం, అగ్నిపర్వతాన్ని ఫైరింజన్[...] ఆర్పాల నుకోవడమే గానీ ఇంకేం కాదు. ఇ[...]సిస్టబుల్ అందం అంటారే అదే ఇది! ఏ పక్కనుం[...] చూసినా, శరీరంలో ఏభాగాన్ని చూసినా... అంతా [...]ందర్యమ యమే. అందం అనేది చూసే కన్నుల్లో [...]ందం టారు గానీ, ఎలాంటి కంటికైనా 'బ్యూ[...]ఫుల్లే' అనిపించే అద్భుతమైన అందం రమ్యది. [...] ఈ మూడ్ లో గనుక, పరాంకుశం గారు నన్ను [...]పి, ''అమృత్! దేని గురించి నేనిప్పుడు పాఠం చెప్తున్నా[...]?'' అని ప్రశ్నిస్తే,


''రమ్య మెడనునుపు గురించీ మ[...]యు జడ పొడుగు గురించీ వివరిస్తున్నారు సర్''అని నేను బదులిచ్చే ప్రమాదం ఉంది. అంతలా ఉంది నా ఏకాగ్రత - ఆమె వెనుకభాగాల మీద.

నోట్‌బుక్ తెరిచి, ఒక చిన్న పేపర్‌మీద రాసాను''రమ్యా! బోటనీ క్లాసయ్యాక ఒకసారి ఆడిటో[...]యం దగ్గరకు రా, ప్లీజ్''అని.

ఆ పేపర్‌ని నాలుగైదు మడతలు పె[...], జెమ్‌క్లిప్‌తో రమ్య జడ చివరికు చ్చుకి ఫిక్స్ చేసాను.

ఫాక్స్ మెషీన్ మీది ఆన్ బటన్ నొక్కినట్టు, ఆ జడకొనను పట్టు

[...]మ్మడి రవీంద్రనా[...]



కుని సున్నితంగా గుంజాను.

యథాలాపంగా చేస్తున్నట్టుగా, జడను ముందుకు వేసుకుంది రమ్య, నా సంకేత మర్థమై!

★★★

క్లాస్‌రూమ్స్‌కి దూరంగా, విసిరేసినట్టుందా కాలేజీ ఆడిటోరియం, దాని వెనుకవైపు మెట్ల దగ్గర మాంచి ఏకాంతం. మాలాంటి లవ్‌బర్డ్స్ తప్ప ఎవ్వరూ రారు.

''ఏంటి అమృత్? రమ్మన్నావ్?''అడిగింది రమ్య నాకెదురుగా కూర్చుని.

''రోజూ చుడీదార్స్ వేసుకొచ్చేదానివి ఏమైందివేళ లంగా వోణీలో వచ్చావ్? ప్రాణాలు పోతున్నాయ్''

అన్నాను. మొట్టమొదటిసారి రమ్యని లంగావోణీల్లో చూస్తున్న సంభ్రమాన్ని దాచకుండా.

''ఏం?''

''అది జాన్నాలేక వీపా అన్న సందేహం తీరక!''

''రచయిత బుద్ధులు పోనిచ్చుకున్నావ్ కాదు''

''చిన్న కరెక్షన్. నన్ను రచయితను చేసిందే నీ అందం. నాలోని రైటర్ అనే వాడికి అసలుసిసలు ప్రేరణ నీ సౌందర్యమే. నీ జడమీదొట్టు''

''చాల్లే. ఇందుకా ఏదో పెద్ద పనున్నట్టు ఇక్కడకు రమ్మని జడ-సందేశం పంపావ్?''

''అది కాదు రమ్యా నీముఖంలో ఎర్రగా పండిన దానిమ్మ గింజల్లా ఉండే భాగాలమీదే కాదు కనీసం నల్లని నీక నురెప్పలమీద కూడా నన్ను ముద్దుపెట్టుకోనివ్వవు నువ్వు. ఓసారి వెనక్కు తిరిగితే, కనీసం ఆ జున్ను ముక్కమీదైనా...''

''పళ్లు రాల్తాయ్''


''నేను ముద్దుపెట్టుకుంటానంటోంది జున్నులాంటి

నీ వీపుని, మీ ఇంట్లో చేసే మైసూర్ పాక్‌ని కాదు- పళ్ళు రాలేంత ప్రమాదం ఉండటానికి''

''కామెడీయా?''

''ఛీ-నీ అంత పిసినిగొట్టు ప్రేమికురాల్ని, నేనెక్కడా చూళ్ళేదు. నీ అంత ఆర్థడాక్స్ గాల్‌ఫ్రెండ్, బ్లాకెండ్ వైట్ సినిమాల్లో కూడా ఉండుండదు. ఛ!''

''నీ వాలకం చూస్తుంటే, ఎంసెట్‌లో ర్యాంక్ సంగతి దేవుడెరుగు. అసలు ముందీ ఇంటర్ పాసవుతావా అని డౌటుగా ఉంది''




''ఒరిస్సా వరదబాధితుడిలెవెల్లో నువ్ నన్నిలా ఆక మాడ్చి చంపుతుంటే, అసలేదీ సాధించలేను''

''అమృత్! నేను సీరియస్‌గా చెప్తున్నాను. పెళ్ళికి ముం ఏ హద్దూ దాటకూడదన్నది నా నియమం. అయ్ బిలీవ్ ఇన్ ఇట్. నన్ను వంత పెట్టాలని గానీ, టెంప్ట్ చెయ్యాలని గానీ, బ్లాక్ మెయిల్ చేయా గానీ చూడకు. ప్లీజ్''పదునుగా చెప్పింది రమ్య.

★★★

సీనియర్ ఇంటర్ చదువుతున్న నాకూ రమ్యకూ మధ్య ప్రేమ మొదలై అర్థ సంవత్సరం దాటింది. రాజకీయాల్లోంచి అవినీతిని తీసే ం సాధ్యపడొచ్చే మోగానీ నా రక్తంలోంచి రొమాన్స్‌ని తీసేయటం మా అసంభవమన్న సంగతి నాప్రేమలో పడ్డ నాల్గురోజులకే తెల్సుకుంది రమ్య నీనెంత సరసహృదయుడ్నో ఆమె అంత సనాతనం. ఎమ్‌సెట్ లో టాపర్‌గ లవాల న్నది ఆమె లక్ష్యం. దానికితోడు, పెళ్ళికి ముందు చిరుత్తి అలవాటు పడితే, పెళ్లయ్యాక తొలిసంగమంలో థ్రిల్ తరిగిపోతుందనేది మరో బలమైన నమ్మిక. నాలోని హార్మోన్ల గొడవను అర్థం చేసుకోదు!

THE STORY BEGINS:

ఆరోజు:-

జువాలజీ ల్యాబ్‌లో ప్రాక్టికల్స్ అయ్యేసరికి ఆలస్యమైపోయింది టైం. ''బస్సెళ్ళిపోయి ఉంటుంది. ఈరోజు నాబైక్‌లో వచ్చెయ్. మీ ఇంటిదగ్గర డ్రాప్ చేస్తాను''అని చెప్పాడు అమృత్ రమ్యతో.

## మరో వయాగ్రా!

వయాగ్రా సృష్టించిన సంచలనం ఇంకా సద్దుమణగకముందే ఆస్ట్రేలియాకు చెందిన వైద్యు లు మరో వయాగ్రాను తయారుచేశామంటున్నారు. పురుషులలో లైంగికవాంఛను పెంపొందించేందుకు ప్రాజాన్, ఫ్లుడాక్ పేరుతో తాము తయా రుచేసిన పిల్ అమోఘంగా పనిచేస్తుందంటున్నారు వారు. సిడ్నీలోని సెయింట్‌లూక్స్ హాస్పిట ల్‌కు చెందిన వైద్యులు 26మంది పురుషులపై తాము జరిపిన పరిశోధన సత్ఫలితాలను ఇ ందంటున్నారు. సెక్స్‌కు కొన్ని గంటల ముందు ఈ పిల్‌ను వేసుకుంటే ఎంతో ఉత్సాహం పాల్గొనే అవకాశం ఉందని డాక్టర్లు చెబుతున్నారు. ఈ పిల్‌ను త్వరలో మార్కెట్‌లోకి వి ందలచేయనున్నారు.

ఏమనుకుందో గానీ, వద్దనకుండా వచ్చి అమృత్ హీరోహోండా వెనుక కూర్చుంది.

ఆ కాలేజ్ ఊరికి దూరంగా, పొలాలమధ్య ఉంటుంది. ఊళ్ళోకి వెళ్ళటానికి దాదాపు 20 నిమిషాలు డ్రైవ్ పడ్తుంది బైక్‌మీద.

కాలేజ్ గేటు దాటి మెయిన్ రోడ్డు ఎక్కి ఐదునిమిషాలు ముందుకు వెళ్ళారో లేదో, వర్షం మొదలైంది హఠాత్తుగా.

''రమ్యా! ఆగుదామా?''అడిగాడు అమృత్.

''ఊ. ఆ చెట్టు కింద ఆపు''చెప్పింది రమ్య. బుక్స్ భద్రంగా పట్టుకుని. బండి ఆపి స్టాండ్ వేసాడు అమృత్. చెట్టు క్రింద ప్రక్కప్రక్కన నిల్చున్నారు వాళ్ళిద్దరూ. వాన పెద్దదవుతూ, గాలిని జత తెచ్చుకుంటోంది. గాలి పెరిగేసరికి జల్లు వచ్చిపడ్తోంది వాళ్ళ మీద.

రోడ్‌కి ఓ ప్రక్కన పంట పొలాలున్నాయి. ఆ పొలం గట్టు మీద గుబురుగా పెరిగిన ఒక పొద ఉంది.

''అక్కడికెళ్దాం. ఇక్కడుంటే తడిసిపోతాం'' ఆ పొదను చూపించి చెప్పాడు అమృత్.

''పద'' అంది రమ్య పుస్తకాల్ని గుండెలకి హత్తుకుని.

ఇద్దరూ, అక్కడికి వెళ్ళారు- రోడ్‌మీద నుండి, ఆ గట్టు మీదికి వేసిన వంతెన మీదకి నడిచి.



అంతకు ముందొకసారి ఆమె లంగా వోణీల్లో కాలేజీకి వస్తే'చాలా బావుంది' అని అతను పదేపదే పొగడడం వలనో ఏమో, ఎప్పుడూ చుడీదార్లలో వచ్చే రమ్య ఆరోజు లంగావోణీల్లో వచ్చింది.

''అమృత్, భయంగా ఉంది'' బెదురుచూపులు చూస్తూ అంది.

''ఎందుకు? ఇదేం అడవికాదు. అర్ధరాత్రీ కాదు. అదిగో మనకాలేజ్ కనిపిస్తూనే ఉంది చూడు. వాన వెలియగానే బయల్దేరదాం. డోన్ట్‌వర్రీ, రిలాక్స్!''

చీకటి వానచినుకుల్లో కరుగుతూ, లోకం మీదికి దండెత్తివస్తోంది. ఆకాశంలో అప్పుడప్పుడూ మెరుపులు. ఆమెరుపు వెలుగులో తెల్లని రమ్య శరీరపు నిగనిగ బయటపడ్తోంది.

కటికచీకటినే కాంతిమయం చేయగలిగేంత రేడియన్స్ ఉంది ఆమె ఒంట్లో. తడిసిన లంగా కూ, జాకెట్‌కు మధ్య భాగం, తడిలో మరింతగా మిలమిల లాడ్తోంది.

పెంకుతీసిన బాయిల్డ్ ఎగ్ మీద కూడా ఉండదేమో అంత నున్నదనం. ఆ 'మధ్యప్రదేశ్'తాలూకు మిసమిసకు ఎంతటి నిగ్రహశక్తైనా 'రిలాక్స్'కాక

ప్పుడు. మడతలెరుగని నడుం, 'ఇంతకు మించిన నాజూకుతనం ఏ వెన్నముద్దకుంది?!' అన్నట్టు చూస్తోంది.

నాలాగే ఈ ఆడపిల్ల సౌందర్యమూ అనంతమే అన్నట్లుగా ఉందా ఆకాశం.

రమ్యలోని తడిసిన అందాల్ని సంభ్రమంగా చూస్తున్నాడు అమృత్. మెరుపు మెరిసినప్పుడల్లా, ఉన్నట్టుండి ఆకాశం పెద్దగా ఉరిమింది. బిత్తరచూపుల్తో మౌనంగా నిల్చున్న రమ్య, భయంతో ఉలిక్కి పడి, అతన్ని కౌగలించుకుంది. ఆమె కౌ అతన్లోని నెత్తుర్ని జివ్వుమనిపించింది. చేతుల్ని ఆమె భుజాలమీద వేసా . ముందు ధైర్యం చెబ్తున్నట్టుగా ఉన్న ఆ స్పర్శ, క్రమంగా కోరికతో రేగుతున్నట్టు నడుంమీదకి కదిలింది.




వానజోరుకి చలిపుడుతున్నా అతని వేయి వేడిగా ఉన్నట్లనిపించింది రమ్యకు. ఆమె చేతిలో పుస్తకాలు జారా అమృత్ తన ఎడం చేత్తో జడను పట్టుకుని, ఆమె మెడ వెనక్కువంచాడు. మె ముఖం ఇప్పుడు అతని పెదవులకు చేరువైపోయింది. తొడిమతొలగి గులాబీ మొగ్గలాంటి ఆమె నోటి అంచుల్ని, అతను తన పెదవుల్లోకి లాక్కు న్నాడు. క్షణం సేపు తాకిన ముద్దు కాదది. గాఢంగా...మెత్తగా...మృదువ ...మత్తుగా...నాలుగైదు నిమిషాల సేపు సాగిన ప్రోలాంగ్డ్ ముద్దు!!

అసలు పురుషస్పర్శే ఎరుగని అమ్మా కి, అంత ఘాటైన ముద్దు ఇచ్చే సరికి శరీరం కంపించింది. అతని స్పర్శ శరీరం స్పందిస్తుందేకానీ, మనసులో ఇన్‌స్టింక్ట్‌వ్‌గా ఉన్న 'ఇది తప్పు' అ భావం పైకి లేస్తోంది.

''అమృత్! ప్లీజ్ వొద్దు''గొణిగిం ఆమె అలా'వొద్దు..ప్లీజ్'అని అనడం, అంటున్నప్పుడు ఆ స్వరంలోని దురూ కూడా అతన్ని, మరింత ఉద్విగ్నపరిచాయి.

''రమ్యా. ప్లీజ్ ''ఆమె అభ్యర్ధనను వ ంచలేని అతన్లోని వయసావేశం.

ఆమెను వెనక్కుతిప్పుకుని, వెనకను గాఢంగా కౌగలించుకున్నాడు. క్లాస్‌రూం లో తనకు రోజూ కన్పించే ఆ మెడను ముద్దుల్తో ముంచెత్తుతున్నాడు.

ఆకాశం మరింత భీకరంగా ఉరిమిం ముందు ఏ ఉరుమైతే భయపెట్టి ఆమెను అతని కౌగిట్లోకి చేర్చిందో, మ అదే ఉరుముతో ఆమె ఆ మైకం నుంచి బయటకు వచ్చింది. ఒక్కసారి అతని చేతుల్ని విడిపించుకుని ఎడంగా జరిగింది. క్రిందపడి వానలో తడుస్తున్న పుస్తకాల్ని ఎత్తి తీసుకుంది. చెదిరిన ముంగురుల్ని పైటనీ సర్దుకుంది. అప్పుడు అమృత్ మళ్లీ ఆమెని మీదకు లాక్కుని హత్తుకున్నాడు.

★★★

''ఛీ..ఛీ...!ఏంటీ రాతలు?!''విదిల్చికొట్టింది రమ్య చేతిలో పేపర్లని. నా వంక చురచుర చూస్తోంది.

నేన్రాసిన ఓ కథకు సంబంధించిన మానుస్క్రిప్ట్ పేపర్లవి!

''అసహ్యంగా ఉంది''అంది రమ్య.''....అయినా కథలో పాత్రలకి మనిద్దరి పేర్లూ తప్ప ఇంకేవీ దొరకలేదా?''కోపంగా అడిగింది.

''నిన్ను తాకడానికీ, ముద్దు పెట్టుకోవడానికీ నువ్వు అనుమతించవ్. నాకేమో అవన్నీ చేయాలని ఉంటుంది. అందుకే కనీసం, కథల్లోనైనా నా ఆశల్నీ, ఊహల్నీ, ఫాంటసీలనీ తీర్చుకోవాలని కావాలనే మన పేర్లు పెట్టాను వాళ్ళిద్దరికీ''చెప్పాను.

రమ్య కాసేపు ఏం మాట్లాడలేదు. తర్వాత చెప్పింది.

''అమృత్! మనం ఇంకా చాలా చిన్నవాళ్ళం. ఈ వయసులో మనకు చదువు ముఖ్యం. జీవితం దానంతటది ఏ మలుపు తిరిగితే ఆ మలుపుకి తిరిగిపోవడం కాదు. మనం ఎంచుకున్న మలుపుకి దాన్ని తిప్పాలి. మనిషికెప్పుడూ ఓ లక్ష్యం ఉండాలి.

ఈ స్టేజిలో మన లక్ష్యం ఎంసెట్‌లో ర్యాంక్ తెచ్చుకోవడం. గోల్- ఓరియెటెండ్‌గా లేకుండా ప్లెజర్- ఓరియెంటెడ్‌గా ఉంటే ఏదీ సాధించలేం. అసలు పరిపూర్ణమైన ఆనందం, అనుకున్నది సాధించినప్పుడే వస్తుంది. ప్లెజర్ వేరూ. హేపీనెస్ వేరూ! రొమాన్సూ, శృంగారం ఉండకూడదని కాదు. కానీ వాటికిది సమయం కాదు. పెళ్లయ్యాక చూడు నేను నీకంటే ఎంత రొమాంటిక్కో తెలుస్తుంది''

''పెళ్లయ్యాక, నువ్వెంత రొమాంటిక్కో మీ ఆయనకు తెలుస్తుంది గాని నాకెలా తెలుస్తుంది?''నవ్వుతూ అన్నాను ఉడికించాలని.

''చంపుతా రాస్కెల్! ఎంసెట్‌లో ర్యాంక్ తెచ్చుకో అప్పుడు ముద్దు వరకూ ఓకే చేస్తాను''

''నిజం? ప్రామిస్?''ఆనందపడిపోతూ అడిగా.

''ప్రామిస్...''అన్చెప్పి, కాస్త ఆగి మళ్ళీ చెప్పింది.''..కానీ, ముద్దు నువ్వు పెట్టకూడదు. నేనే ఇస్తాను''

''ఏం''

''అమ్మో. నీముద్దుని నేను త..ట్టు..కో..లే..ను''అంది, ఆకథలో ముద్దుని గుర్తు తెచ్చుకుని. నాకు నవ్వొచ్చింది.

''ముద్దు నువ్విచ్చినా, నేనిచ్చినా దాన్ని ఎలా'ప్రొలాంగ్'చేయాలో నాకు తెల్సులే అమ్మాయ్. క్షణం సేపే పెట్టుకున్నా, నిమిషాల తరబడీ పెట్టుకున్నా, దాన్ని రసరమ్యంగా మలచుకోవడం నాకు 'జాన్ను'తో పెట్టిన విద్య''!

ఆమాటలు పైకి అన్లేదు నేను. లోలోపలే అనుకున్నాను. కానీ ఒకటి మాత్రం స్థిరంగా నిర్ణయించుకున్నాను. ఆరోజునుంచీ చదువుమీద శ్రద్ధ చూపాలని.

నారమ్య ఇచ్చే ముద్దుకోసమే కాదు 'మా' భవిష్యత్తుకోసం కూడా!!

★

